www.suryaa.com
తెలుగు దినపత్రిక
# సూర్య
## ఉమ్మడి వరంగల్
హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు
గురువారం । 4 । ఏప్రిల్ । 2024 । పేజీలు : 10



## జనగామ డివిజన్ ఏఎస్పీగా అంకిత్ కుమార్



జనగామ అర్బన్, ఏప్రిల్ 03, సూర్య న్యూస్ : జనగామ డివిజన్ ఏఎస్పి గా గ్రేహౌండ్స్ కమాండర్ అంకిత్ కుమార్ ను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

# గెలుపుపై గురి...!

- ప్రత్యేక వ్యూహంతో ముందుకు
- మద్దతు కోసం పాట్లు
- ప్రధాన పార్టీల అభ్యర్థులు బిజీ బిజీ
- గెలుపునకు సహకరించాలని వేడుకోలు
- సొంత పార్టీ నాయకులను ప్రసన్నం చేసుకుంటున్న అభ్యర్థులు







హనుమకొండ సూర్య ప్రతినిధి, ఏప్రిల్ 03, మేజర్ న్యూస్ : లోక్ సభ సమరానికి ప్రధాన పార్టీలుసై అంటున్నాయి. గెలుపే లక్ష్యం ప్రధాన రాజకీయ పక్షాలు ప్రచార వ్యూహాలపై గురి పెట్టాయి. ఉమ్మడి జిల్లా వరంగల్‌లో మానుకోట ఎస్టీ రిజర్వ్ కాగా వరంగల్ ఎస్సీ రిజర్వ్ స్థానం కాగా బీజేపి , అధికార కాంగ్రెస్, బీఆర్ఎస్ దృష్టి సారించాయి. ప్రత్యేక వ్యూహ రచనలతో ముందుకు వెళ్లుతున్నారు. మాను కోట ఎంపి స్థానానికి అభ్యర్థుల ను ఖరారు చేయగా వరంగల్ ఎంపి స్థానాన్నికి కాంగ్రెస్, బిజేపి అభ్యర్థులను ప్రకటించగా బీఆర్ఎస్ నుండి అభ్యర్థిని ప్రకటించాల్సి ఉంది. దీంతో ప్రధాన పార్టీల అభ్యర్థులు మద్దతు కోసం పాట్లు ప డుతున్నారు. ఉమ్మడి జిల్లాలోని అసెం బ్లీ నియోజకవర్గాల వారీగా కార్యకర్తలను, ముఖ్య నేతలను కలుస్తూ మద్దతు కూడగట్టుకోవడానికి ప్రయత్నాలు ప్రారంభించారు. అంతే కాకుండా సొంత పార్టీ నాయకులను ప్రసన్నం చేసుకుంటున్నారు. ప్రచారంపై దృష్టి కేంద్రీకరిం చిన అభ్యర్థులు తమ తమ స్టైల్ లో ముందుకు సాగుతున్నారు.

**ఆపరేషన్ ఆకర్ష్ మంత్రంతో కాంగ్రెస్....**

ఆపరేషన్ ఆకర్ష్ మంత్రంతో కాంగ్రెస్ ముందు కు వెళ్లుతుంది. ఉమ్మడి జిల్లాలో అసెంబ్లీ స్థానాలను గెలుచుకున్న మిగతా 2లో..



కడియం శ్రీహరి రాజకీయ ప్రస్థానంలో

## అడుగడుగున కుట్రలే

తోటి నాయకుల ఎదుగుదలను సహించలేరు

తెదేపా నుంచి కడియం శ్రీహరి రేవంత్ రెడ్డికి సాహిత్యం

ఎమ్మార్పీఎస్‌కు చేసింది గోరంత పొందింది కొండంత

గతంలోనే మాదిగ ఉద్యమాన్ని దెబ్బతీసిన చరిత్ర కడియంది

ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ

8 లో

## రాబోయేది బీజేపి ప్రభుత్వమే

బిజేపి వరంగల్ ఎంపి అభ్యర్థి ఆరూరి రమేష్



హనుమకొండ సూర్య ప్రతినిధి, ఏప్రిల్ 03, మేజర్ న్యూస్ : రాబోయేది భారతీయ జనతా పార్టీ ప్రభుత్వ మేనని , మళ్లీ ప్రధాని నరేంద్ర మోడీ అని ప్రతిపక్ష నాయకులు కూడా బహిరంగంగా చెప్తున్నారని వారి ఓటమి గురించి వారికే ప్రగాఢ నమ్మకంతో ఉన్నారని మిగతా 2లో..

సూర్య విలేకరులు కావలెను

వరంగల్, హనుమకొండ జిల్లాల పరిధిలో న్యూస్ కంట్రి బ్యూటర్లుగా పని చేయుటకు ఆసక్తి కల వారిని ఆహ్వానిస్తున్నాం. స్థానిక సమస్యల పట్ల అవగాహన తెలుగు భాషలో ప్రావీణ్యం కలిగిన అభ్యర్థులు అర్హులు.

అనుభవం ఉన్న వారికే ప్రాధాన్యత

విద్యార్హత ఇంటర్

వరంగల్ జిల్లా పరిధిలో....

✦ వరంగల్ కలెక్టరేట్ ✦ కార్పొరేషన్ ✦ ఎనుమాముల మార్కెట్, ✦ న్యూ శాయంపేట ✦ ములుగురోడ్ చౌరస్తా ✦ గీసుకొండ ✦ సంగెం ✦ నర్సంపేట రూరల్ ✦ వరంగల్ టౌన్ ✦ ఖిలా వరంగల్ ✦ వర్ధన్నపేట రూరల్ ✦ దుగ్గొండి ✦ కాశిబుగ్గ ✦ కరీమాబాద్ ✦ పోచమ్మమైదాన్

హనుమకొండ జిల్లా పరిధిలో...

✦ కాజీపేట ✦ మడికొండ ✦ హసన్‌పర్తి ✦ నడికూడ ✦ కె.యు. ✦ భీమారం ✦ నయీంనగర్ ✦ బాలసముద్రం ✦ సుబేదారి,

ఉమ్మడి జిల్లాలో అడ్వర్టైజ్‌మెంట్ విభాగంలో పని చేయుటకు ఆసక్తి గల వారు కావలెను

ఆసక్తి కలిగిన వారు సంప్రదించవలసిన నెం

9885221755



## ఉపాధి హామి సిబ్బందికి పని కల్పిస్తూ మండలానికి మంచి పేరు తీసుక రావడం అభినందనీయం

### పరకాల ఎంపిడిఓ పెద్ది అంజనేయులు

### పంచాయతీ కార్యదర్శులను, ఫీల్ అసిస్టెంట్లను ఘనంగా సన్మానించిన ఎంపిడిఓ

పరకాల, ఏప్రిల్ 03,సూర్య న్యూస్: గ్రామాలలో పంచాయతీ కార్య దర్శులు , ఫిల్ అసిస్టెంట్లు తమదైన శైలిలో పని చేస్తూ ఉపాధి హామి సిబ్బంది కి పని కల్పిస్తూ మండలానికి మంచి పేరు తీసుక రావ డం అభినందనీయమని పరకాల ఎంపిడిఓ పెద్ది అంజనేయులు అన్నారు. బుధవారం ఎంపిడిఓ కార్యాలయంలో ఎండిపిఓ పెద్ది అంజనేయులు అధ్యక్షతన పంచాయతీ కార్యదర్శులకు, ఉపాధి హామి సిబ్బందికి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా 2023- 24 సంవ త్సరంలో మండలంలోని 10 గ్రామాలలో ఉపాధి హామి పనులు ము మ్మరంగా నిర్వహించి జిల్లాలో ఉత్తమ స్థాయిలో నిలిచిన లక్ష్మీపురం గ్రామ పంచాయతీ కార్యదర్శి రిజ్వాన్ ఫీల్ , అసిస్టెంట్ చిరంజీవి , నాగారం పంచాయతీ కార్యదర్శి రమేష్ , ఫీల్ అసిస్టెంట్ గడ్డం కోమల, పోచారం పంచాయతీ కార్యదర్శి కవిత, ఫీల్ అసిస్టెంట్ మురళిని ఎంపిడిఓ పెద్ది అంజనేయులు, ఎంపిఓ భాస్కర్, ఏపిఓ ఇందిరలు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ పెద్ది అంజనేయులు మాట్లాడారు. సమావేశంలో ఈసీ రజనీకాంత్ , టెక్నికల్ అసిస్టెంట్ సుమలత, 10 గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, 10 గ్రామాల ఫీల్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.



# గెలుపుపై గురి ....!

మొదటి పేజీ తరువాయి..

కాంగ్రెస్ వచ్చే లోక్ సభ ఎన్నికల్లో సత్తా చాటాలన్న పట్టుదలతో పక్కా ప్రణాళికలతో ముందుకు వెళ్లుతుంది. ప్రకటించిన అభ్యర్థులు సొంత పార్టీ నేతలను ప్రసన్నం చేసుకుంటు మంత్రులను, ఎమ్మెల్యేలను, ముఖ్య నేతలను కలుస్తూ మద్దతును కూడగట్టుకుంటు తమ గెలుపుకు సిద్ధం చేసుకుంటు న్నారు. అయితే వరంగల్ ఎంపి స్థానానికి ప్రకటించిన బీఆర్ఎస్ అభ్యర్థిని కాంగ్రెస్ లోకి తీసుక వచ్చి పార్టీ టికెట్ ఇచ్చి బీఆర్ఎస్ పార్టీకి షాక్ ఇచ్చింది. అంతే కాకుండా మానుకోట ఎంపి అభ్యర్థి బలరాంనాయక్ గత అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యేల గెలుపు కోసం ఇతర ప్రజాప్రతినిధులు, నాయకులతో కలిసి ముమ్మర ప్రచారం చేశారు. ఇప్పటికే ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా వివిధ పార్టీ నేతలు, నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ తీర్థం తీసుకున్నారు. ఇంకా కాంగ్రెస్ పార్టీలో కి రావడానికి సిద్ధం అవుతున్నారు. రెండు స్థానాలలో కాంగ్రెస్ బలం పెరగగా రెండు లోక్ సభ స్థానాలను కైవసం చేసుకోవడానికి పక్కా ప్రణాళికలతో ముందుకు వెళ్లుతుంది .

### మోదీ చరిష్మాతో ముందుకు ...

రెండులోక్ స్థానాలపై దృష్టి సారించిన బిజేపి దూకుడు పెంచింది. బీఆర్ ఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షులు , వర్ధన్న పేట మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ ను పార్టీలో చేర్చుకొని వరంగల్ ఎంపి అభ్యర్థిగా ప్రకటించారు. అదేవిధంగా బీఆర్ఎస్ మాజీ ఎంపి సీతారాంనాయక్‌ను బిజేపిలోకి చేర్చుకోని మాను కోట బిజేపి ఎంపి అభ్యర్థిగా ప్రకటించారు. దీంతో తమ బలం పెరి గిం దని బిజేపి భావిస్తోంది. బీఆర్ఎస్ నేతలు, ఉద్యమ కారుల పై ప్రత్యేక దృష్టి సారించి వారుపై దృష్టి పెట్టి సారించి నేతలను చేర్చుకోవం తమకు కలిసి వ స్తుందని కమలదళం భావిస్తుంది. విజయమే లక్ష్యంగా రూపొందిం చుకున్న ప్రణాళికల ప్రకారం ప్రజా క్షేత్రంలోనే ఉంటూ ప్రచారం ముమ్మరం చేశారు. ప్రతి రోజు ఏదోఒక బూత్, కార్యకర్తల సమావేశాలు నిర్వహిస్తున్నారు. ఓటర్లను ఆకర్షించే ప్రయత్నం చేస్తున్నారు. బిజేపి అమలు చేస్తున్న అభివృద్ధి , సంక్షేమ పథకాలు, అయోధ్యలో రామాలయం గుడి నిర్మాణం , ఇంటింటికి అక్షంతలు ప్రజల్లోకి తీసుకెళ్లి ఓటు వేయాలని అభ్యర్థిస్తున్నారు ప్రధాని మోదీ చరిష్మా ను ఆయుధంగా ప్రచారం చేస్తూ ముందుకు వెళ్తున్నారు.

### గులాబీలో....

గత అసెంబ్లీ ఎన్నికల్లో పరాభావం.. వరంగల్ బీఆర్ఎస్ ఎంపి అభ్యర్థిగా ప్రకటించిన కడియం కావ్య తన తండ్రి స్టేషన్ ఘన్ పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరితో కాంగ్రెస్‌లో చేరడంతో బీఆర్ఎస్ నేతలు షాక్ కు గురి చేసింది.

దీంతో ఎన్నికల్లో ఎలాగైనా సత్తా చాటాలని భావిస్తున్న ఆ పార్టీ అధిష్టానం వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నట్లు తెలుస్తోంది. వరంగల్ ఎంపి స్థానానికి మాజీ మంత్రి హరిష్ రావు ఆధ్వర్యంలో ముఖ్య నేతలు పాల్గొని సమావేశం నిర్వహించి అభ్యర్థి పై చర్చించారు. రెండు రోజుల్లో ప్రకటించే అవకాశాలు ఉన్నాయని పార్టీ నేతలు పేర్కొంటున్నారు. మా నుకోట సిట్టింగ్ ఎంపి కవిత బరిలో ఉండి ముమ్మరం ప్రచారం పై దృష్టి సారించారు. మొత్తానికి రెండు పార్లమెంట్ స్థానాల్లో బీఆర్ఎస్ అభ్యర్థుల ను గెలిపిం చుకోవడానికి అధిష్టానం ప్రత్యేక దృష్టి సారించింది.

# రాబోయేది బీజేపి ప్రభుత్వమే

మొదటి పేజీ తరువాయి..

బిజేపి వరంగల్ ఎంపి అభ్యర్థి ఆరూరి రమేష్ అన్నా రు. బుధవారం వరంగల్ పార్లమెంట్ విజయానికి సిద్ధమయ్యేందుకు వరంగల్ బిజేపి జిల్లా పార్టీ కార్యా లయంలో పరకకాల నియోజకవర్గ పరిధిలోని దామెర, ఆత్మకూరు మండలాలబూత్ కార్యకర్తలతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆరూరి రమేష్ ముఖ్య అతిథి గా హాజరై మాట్లాడుతూ బిజేపి గెలుపు కోసం ప్రతి పక్షాలు కూడా పరోక్షంగా సపోర్ట్ చేస్తున్నారని పేర్కొ న్నారు. అది మన మోడీ పాలన దక్షతకు నిద ర్శనమన్నారు. శత్రువులని కూడా మిత్రులు మలిచే నాయకత్వం మనది అన్నారు. కుంభకోణాల పా ర్టీగా కాంగ్రెస్ పార్టీ ఎన్నో ఏళ్లుగా అప్రతిష్ట ను మూట కట్టుకుందని విమర్శించారు. సమావేశం లో పార్లమెంట్ ప్రభారి మురళీధర్ గౌడ్, జిల్లా అధ్యక్షు రాలు రావు పద్మ, కాళీ ప్రసాద్, సత్యనారా యణ, కాచం గురుప్రసాద్ , రాజవీరు. జితేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# గుత్తి కోయ గిరిజనులకు ఆరోగ్యంపై ప్రత్యేక అవగాహన కల్పించాలి

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

### ఆస్పత్రిలో చేరిన గుత్తి కోయ మహిళా ప్రసవం పై ప్రత్యేకంగా ఆరా

ములుగు, సూర్యా ప్రతినిధి ఏప్రిల్ 3 (మేజర్ న్యూస్): గుత్తి కోయ గిరిజనులకు ఆరోగ్యం పై ప్రత్యేక అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. బుదవారం జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ములుగు సామాజిక ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వెంకటాపూర్ మండలం పరిధిలోని తొర్రిచింతలపాడు గుత్తికోయ గ్రామానికి చెందిన ఇద్దరి కవలలకు జన్మనిచ్చిన గుత్తికోయ బాలింత మహిళకు ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలు, ఆరోగ్యం పరిస్థితిని కలెక్టర్ స్వయంగా మహిళను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గుత్తి



కోయ గిరిజన గ్రామాలలో మహళలకు రెవిన్యూ , పోలీస్, వైద్యాధికారుల సమన్వయంతో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు కల్పించాలని సూచించారు.

మహిళలు ప్రెగ్నెన్సీ విషయంలో జాగ్రత్త పాటించాలని సొంత వైద్యంతో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో చికిత్స చేసుకోవాలని తెలిపారు. ముఖ్యంగా గుత్తి కోయ గ్రామాలపై ఆశ వర్కర్స్ ఏఎన్ఎంలు అప్రమత్తంగా ఉండాలని గర్భిణీ స్త్రీల విషయంలో పూర్తి వివరాలు స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో నమోదు చేయాలని, డెలివరీ సమయం లో వారితో మాట్లాడి ముందుగానే ఆరోగ్య కేంద్రాలకు తరలించే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ చిత్రామిశ్రా, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి.శ్రీజ, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అలేం అప్పయ్య , సామాజిక ఆరోగ్య కేంద్ర వైద్య అధికారి డాక్టర్ జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

# వడ్డెరులకు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

## మంత్రి సీతక్క కు వినతి పత్రం అందచేసిన జిల్లా అధ్యక్షులు గండికోట వెంకటస్వామి



ములుగు, సూర్యప్రతినిధి ఏప్రిల్ 3 (మేజర్ న్యూస్): వడ్డెరల అభివృద్ధి కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని కోరుతూ మంత్రి సీతక్కకు బుధవారం వినతిపత్రం అందజేశారు. ములుగు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వడ్డెరలకు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని వడ్డెర సంఘం జిల్లా అధ్యక్షులు గండికోట వెంకటస్వామి ఆధ్వర్యంలో తెలంగాణ పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క కు వినతిపత్రం అందజేశారు. తెలంగాణ వడ్డెర సంఘం అండ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బుదవారం మంత్రి దనసరి సీతక్క నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి రాష్ట్రంలో వెనకబడిన వడ్డెర్లకు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని కోరారు. అనంతరం తెలంగాణ వడ్డెర సంఘం అండ్ చారిటబుల్ ట్రస్ట్ ములుగు జిల్లా అధ్యక్షుడు గండికోట వెంకటస్వామి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ 2023 ఎన్నికల మేనిఫెస్టోలో వడ్డెర కులానికి కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని వెల్లడించారన్నారు. రాష్ట్రంలో ఇటీవల జరిగిన మంత్రి వర్గ సమావేశంలో 16 కులాలకు కార్పొరేషన్ ఏర్పాటు చేసి వడ్డెర కులాన్ని విస్మరించారాని అన్నారు. కార్పొరేషన్ పై అసంతృప్తి చెందిన వడ్డెర కులస్తులంతా వడ్డెర కార్పొరేషన్ ఏర్పాటు కోసం తెలంగాణ రాష్ట్రంలోని 119 మంది ఎమ్మెల్యేలకు, మంత్రులకు వినతి పత్రాలు అందిస్తున్నామని అన్నారు. పార్టీలు మారుతున్నాయి, పాలకులు మారుతున్నారు కాని వడ్డెర్ల జీవితాలు మాత్రం మారడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హయాంలో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి దివంగత వైయస్ రాజశేఖర్ రెడ్డి వడ్డెర కులాన్ని ఎస్టీలో చేర్చుతామని బహిరంగ సభలో ప్రకటించారు. తెలంగాణ స్వరాష్ట్రం ఏర్పడ్డాక అప్పటి ముఖ్యమంత్రి కెసిఆర్ వడ్డెర కులాన్ని ఎస్టిలో చేర్చాలని వడ్డెర సంఘం నాయకులు పలుసార్లు వినతులు కొరారు.

తమ డిమాండ్ల పరిష్కారం కోసం కలెక్టర్ ఆఫీసులు అసెంబ్లీ ముందు ఇందోళన చేశామన్నారు. కాంగ్రెస్ పార్టీ 2023 ఎన్నికల మేనిఫెస్టోలో వడ్డెర కులానికి వడ్డెర కార్పొరేషన్ ఏర్పాటు చేసి సరిపడా నిధులు కేటాఇస్తామని అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా పలుమార్లు రాహుల్ గాంధీ వడ్డెర కులాన్ని ఎస్టీ జాబితాలో చేరుస్తామని బహిరంగ సభలో ప్రకటించారు. ఇప్పటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వడ్డెర్లను ఎస్టిలో చేర్చాలని అనేక సందర్భాల్లో ప్రస్తావించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే వడ్డెర జీవితాలు మారుతాయని, కాంగ్రెస్ పార్టీకి రాష్ట్ర వ్యాప్తంగా వడ్డెరులు అండగా ఉండి ఓట్లు వేసి గెలిపించారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి వడ్డెర కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి, గొల్లెన సారంగపాణి జిల్లా గౌరవ అధ్యక్షులు, ఆలకుంట రమేష్, వెంకటాపురం మండల అధ్యక్షులు, గొల్లెన వెంకటేష్, ములుగు నాయకులు, గొల్లెన సంతోష్, గండికోట సిద్ధూ, అల్లేపు రాజు, వల్లెపు శ్రీకాంత్, వల్లెపు రవి, సంపంగి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ నాయకులను పరమర్శించిన ఝాన్సీ రాజేందర్ రెడ్డి



తొర్రూర్ ఏప్రిల్ 3 మేజర్ న్యూస్ ( సూర్య): తోరూర్ పట్టణ లోని ప్రముఖ వ్యాపారవేత్త మాశెట్టి.రమేష్, అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకొని ఈరోజు వారి ఇంటికి వెళ్లి ఝాన్సీ రాజేందర్ రెడ్డి రమేష్ కుటుంబ సభ్యు ల, నుంచి యోగ క్షేమాలు తెలుసుకున్నారు. తదనంతరం పెద్ద వంగర మండలం రెడ్డి కుంట తండాకు, చెందిన కాంగ్రెస్ నాయకులు బానోత్ .శంకర్, అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకొని ఇంటికి వెళ్లి పరమార్శించి తగు సూచనలు చేసినారు.ఇంచార్జ్ ఝాన్సీ రాజేందర్. ర్రెడ్డి. అదే తండా కు చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు భానొతు. బుచ్చి రాములు పక్షవాతంతో బాధపడుతున్న విషయం తెలుసుకొని ఈరోజు వారి ఇంటికి వెళ్లి పరామర్శించి తగు సూచనలు చేశారు. ఝాన్సీ రాజేందర్ రెడ్డి వెంట ప్రజాప్రతినిధులు మండల పార్టీ నాయకులు పార్టీ ముఖ్య నాయకులు యూత్ నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం



గోవిందరావుపేట, ఏప్రిల్ 3 (మేజర్ న్యూస్ సూర్య): గోవిందరావుపేట మండలం చల్వాయి గ్రామంలో ఎర్రబెల్లి రమేష్ కూతురు దురదృష్టవశాత్తు ఆత్మహత్య చేసుకోగా బాధితుల కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ నేతలు చేయూతను అందించారు. బుధవారం బాధిత కుటుంబానికి చల్వాయి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ కుమార్ ఆదేశాల మేరకు ఎర్రబెల్లి పూజ కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సాయం అందజేయడంతో పాటు రమేష్ కుటుంబాన్ని ఆదుకుంటామని అండగా నిలుస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గోవిందరావుపేట మండల ప్రధాన కార్యదర్శి, చల్వాయి గ్రామ మాజీ ఉపసర్పంచ్ తేళ్ల హరిప్రసాద్, ఎంపీటీసీ చాపల ఉమాదేవి, కాంగ్రెస్ పార్టీ చల్వాయి గ్రామ కమిటీ అధ్యక్షుడు వేల్పుగొండ ప్రకాష్, మాజీ వార్డు సభ్యురాలు ఏదుల రాధిక, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు పడిదల సాంబయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు బిజ్జా సురేష్, చిక్కుల వెంకటేష్, బల్లెం ముత్తయ్య, గోదా సంతోష్, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## ఘనంగా మాజీ ఎమ్మెల్యే నేమరు గొమ్ముల సుధాకర్ రావు జయంతి వేడుకలు



పెద్ద వంగర 03 సూర్య మేజర్ న్యూస్: పెద్ద వంగర మండలంలోని వడ్డె కొత్తపల్లి గ్రామానికి చెందిన పాలకుర్తి మాజీ శాసనసభ్యులు కీర్తిశేషులు డాక్టర్ నెమరుగమ్ముల సుధాకర్ రావు జయంతి పురస్కరించుకొని ఈరోజు బస్ స్టాండ్ సెంటర్ వద్ద వారి సోదరులు ఎన్.ప్రదీప్ రావు గారు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు స్కూల్ పిల్లలకు ఉపాధిహామీ కూలీలకు పండ్లు బిస్కెట్స్ మిఠాయిలు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ సాబ్ అభిమానులు గ్రామ ప్రజలు మాజీ మార్కెట్ చైర్మన్ శ్రీను సైదులు యాకయ్య మరియు ఆశ వర్కర్లు అభిమానులు పాల్గొన్నారు.

## గాలికుంటు వ్యాధి నివారణకు పశు వైద్య శిబిరం ప్రారంభం



పర్వతగిరి (మార్చి 3 )సూర్యా న్యూస్: పర్వతగిరి మండలంలోని దౌలత్ నగర్ గ్రామంలో పశువులకు వైద్య శిబిరం వెటర్నరీ డాక్టర్ నరేష్ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో గాలికుంటు వ్యాధి నివారణకు సుమారు 100 పశువులకు టీకాలని ఇచ్చారు. ఈ శిబిరాన్నిడాక్టర్ నరేష్ తో కలిసి జిల్లా కోఆప్టెడ్ సభ్యులు మహమ్మద్ సర్వర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రైతులు దొనికి కొమురయ్య, అబ్రపురి వెంకటేశ్వర్లు కత్తుల శ్రీశైలం సానం కుమార్ మాలోత్ దేవేందర్ గోపాలమిత్రలు పాల్గొన్నారు

## నూతన వధూవరులను ఆశీర్వదించిన నాయకులు

### మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

### జడ్పీటిసి మంగళపల్లి శ్రీనివాస్



తొర్రూర్ ఏప్రిల్ 3 మేజర్ న్యూస్ (సూర్య): తొర్రూర్ మున్సిపాలిటీ పరిధిలోని సి.పి.ఐ ఎం.ఎల్. న్యూ డెమోక్రసీ మహబూబాబాద్ జిల్లా నాయకులు కొత్తపల్లి .రవి కూతురు వివాహానికి మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు జడ్పీటిసి .మంగళపల్లి. శ్రీనివాస్, ,తొర్రుర్ మాజీ సర్పంచ్. కర్నే .సోమయ్య, తొర్రూర్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్. ఎన్నమనేని.. శ్రీనివాసరావు, తొర్రూర్ పట్టణ బి .ఆర్. ఎస్. వర్కింగ్ ప్రెసిడెంట్ హనుమాన్ల. ప్రదీప్ రెడ్డి, , కర్ణె. నాగరాజు ,టీవీ టి..వి 5.విబేఖరి, శేఖర్, ,రాయిశెట్టి .వెంకన్న, మరియు తొర్రూర్ ముఖ్య భారత రాష్ట్ర సమితి నాయకులు కొత్తపల్లి రవి కుమార్తె వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

# పారదర్శకంగా మొదటి దశ ఈవిఎం యంత్రాల ర్యాండమైజేషన్ పూర్తి



## జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారిని ఇలా త్రిపాఠి

ములుగు, సూర్య ప్రతినిధి ఏప్రిల్ 3 (మేజర్ న్యూస్): పారదర్శకంగా వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో మొదటి దశ ఈవిఎం యంత్రాల ర్యాండమైజేషన్ పూర్తి చేశామని జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారిని ఇలా త్రిపాఠి అన్నారు. బుధవారం కలెక్టరేట్ సమావేశం మందిరంలో ఐటిడిఏ పిఓ చిత్రామిశ్రా , అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి.శ్రీజ, అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్ మహేందర్ జి లతో కలసి జిల్లా ఎన్నికల అధికారిని ఇలా త్రిపాఠి ఈవిఎం యంత్రాల మొదటి దశ ర్యాండమైజేషన్ ప్రక్రియ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం పారదర్శకంగా ఈవిఎం యంత్రాల ర్యాండమైజేషన్ ప్రక్రియ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో చేపట్టామని అన్నారు. జిల్లాలో ఉన్న ములుగు అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో 303 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని, మన జిల్లాలో 378 బ్యాలెట్ యూనిట్లు, 378



కంట్రోల్ యూనిట్లు, 424 వివిప్యాట్ అందుబాటులో ఉన్నాయని అన్నారు. ప్రజల అభీష్టం మేరకు వివిధ పక్షాలకు చెందిన అభ్యర్థులు విజయం సాధిస్తారని, ఈవిఎం యంత్రాల పై అనవసరపు వద్దంతులు, అపోహలు ప్రచారం అవుతున్న నేపథ్యంలో మరింత పారదర్శకత తీసుకోని వచ్చేందుకు ర్యాండమైజేషన్ ప్రక్రియ ఎన్నికల కమిషన్ ప్రారంభించిందని, ఏ ఈవిఎం యంత్రం ఏ పోలింగ్ కేంద్రం పరిధిలో వెళ్తుందో ఆన్ లైన్ ఎన్నికల కమిషన్ రూపొందించిన సాఫ్ట్ వేర్ మాత్రమే నిర్దేశిస్తుందని అన్నారు. మొదటి ర్యాండమైజేషన్ సంబంధించి హర్డ్ కాపీలు, సాఫ్ట్ కాపీలు రాజకీయ పార్టీల ప్రతినిధులకు అందించామని, నియోజకవర్గ కేంద్రంలో ఉన్న స్ట్రాంగ్ రూం తరలించే సమయంలో రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో చేస్తామని అన్నారు. ఈ సమావేశంలో స్థానిక ఎమ్మార్వో విజయ భాస్కర్, తాడ్వాయి ఎమ్మార్వో రవీందర్, ఎలక్షన్ డిప్యూటీ తహాశీల్దార్ విజయ్, అనిస్ ఫాతిమా, ఎన్నికల సిబ్బంది, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తలకు అండగా ఉంటా ఎర్రబెల్లి దయాకర్ రావు



పర్వతగిరి (మార్చ్ 3) సూర్య న్యూస్: పర్వతగిరి మండలంలోని పలు శుభకార్యాలకు మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు హాజరైనారు. టిఆర్ఎస్ కార్యకర్తలకు అండగా ఉంటానని మాట ఇచ్చారు. బుధవారం సోమరం గ్రామంలో యువకులను కార్యకర్తలను కలుస్తూ మాట్లాడారు.ప్రతి కార్యకర్త కుటుంబాన్ని కంటికి రెప్పల కాపాడుకుంటానని మాట ఇచ్చారు. ఈ కార్యక్రమం లో ఇఛ్ఛిట పర్వతగిరి చైర్మన్ మనోజ్ గౌడ్ టిఆర్ఎస్ నాయకులు బూర శ్యామ్ గౌడ్, జంగిల్ యాకయ్య వడ్లకొండ ఎల్లా గౌడ్ ఖలీల్ రాపాక శేఖర్ కొలిపాక మధు తదితరులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకలలో పాల్గొన్న తొర్రూరు మాజీ సర్పంచులు



తొర్రూర్ ఏప్రిల్ 3 మేజర్ న్యూస్ ( సూర్య): తొర్రూర్ పట్టణంలో జరిగిన పలు వివాహ వేడుకలలో పాల్గొన్న తొర్రూర్ మాజీ సర్పంచులు శ్రీమతి పెదగాని సోమయ్య, కళావతి,. మహబూబా బాద్ జిల్లా సిపిఐ ఎంఎల్ జిల్లా పార్టీ నాయకులు కొత్తపల్లి రవి. విజయ దంపతుల కుమార్తె వివాహానికి హాజరై ఆశీర్వదించినారు. మరియు పట్టణ వాస్తవ్యులు దుస్సా లలిత రంగయ్య కుమార్తె పూజిత శ్రీకాంతుల వివాహ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని నూతన వస్తువులను ఆశీర్వదించిన తొర్రూర్ మాజీ సర్పంచులు.

## మాదిగలను అవమానించిన కాంగ్రెస్ పార్టీని

# వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో భూస్థాపితం చేస్తాం




## దుప్పెల్లి అనిల్ కుమార్ మాదిగ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి

మహబూబాబాద్,టౌన్,ఏప్రిల్ 03, మేజర్ న్యూస్ (సూర్య): పార్లమెంటు సీట్లలో కాంగ్రెస్ పార్టీ మాదిగలకు తీవ్ర అన్యాయం చేసిందని నిరసిస్తూ మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎమ్మార్పీఎస్ మరియు ఎంఎస్పి ఆధ్వర్యంలో మహబూబాబాద్ పట్టణంలో బుధవారం కోర్టు ముందు అంబేద్కర్ చౌరస్తాలో ఎంఎస్పి జిల్లా అధ్యక్షుడు పోలేపాకా ఎల్లయ్య మాదిగ నాయకత్వంలో రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ తో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి దుప్పెల్లి అనిల్ కుమార్ మాదిగ హాజరైమాట్లాడుతూ పార్లమెంట్ సీట్లలో తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీలకు మూడు సీట్లు ఉంటే రాష్ట్రంలోనే అత్యధిక జనాభా కలిగిన మాదిగలకు ఒక్క సీటు కూడా ఇవ్వకుండా రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మాదిగలకు ద్రోహం చేసిందని, రేవంత్ రెడ్డి మాలలకు భయపడి తన ముఖ్యమంత్రి సీటును కాపాడుకోవడం కోసం మాలల మాట వింటూ మాదిగలకు అన్యాయం చేస్తున్నాడని అన్నారు. దళితుల్లో 20% గళ్ళ మాలలకు రెండు సీట్లు కేటాయించి ఊరుకొక్కరు లేని బైండ్ల కులానికి ఒక సీటు ఇచ్చిన రేవంత్ రెడ్డి దళితుల్లో 75% గల మాదిగలకు ఒక్క సీటు ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ లో ఐదు శాతం జనాభా కలిగిన తమ రెడ్డి కులానికి ఆరు సీట్లను కేటాయించుకున్న రేవంత్ రెడ్డి 12 శాతం జనాభా గల మాదిగలకు ఒక్క సీటు ఇవ్వకుండా ద్రోహం చేశాడని అన్నారు. మాదిగల మద్దతుతోనే నేను ఈ స్థాయికి ఎదిగానని నా సొంత కులం నన్ను పట్టించుకోకపోయినా మాదిగలు మాత్రం నా ప్రతి ఎదుగుదలలో వెన్నంట ఉన్నరని అనేక వేదికల మీద మాట్లాడిన రేవంత్ రెడ్డి ఇప్పుడు మాదిగలకు అవకాశాలను ఇవ్వకుండా అవమాన పరుస్తూ నమ్మక ద్రోహానికి పాల్పడ్డాడని అన్నారు.

మాదిగలకు ద్రోహం చేసిన పార్టీలన్నీటిని భూస్థాపితం చేశామని కాంగ్రెస్ పార్టీకి కూడా అదే గతి పడుతుందని హెచ్చరించారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని ఓడించడం కోసం మాదిగలమంతా ఏకమవుతామని అన్నారు.ఈ నిరసన కార్యక్రమంలోఎంఎంఎస్ జిల్లా అధ్యక్షురాలు కత్తుల రేణుక మాదిగ, ఎంఎస్పి జిల్లా ఉపాధ్యక్షుడుఎండీ పాషా, ఎంఎస్పి జిల్లా కార్యదర్శులు కందిపాటి భిక్షపతి మాదిగ, రమేష్ మాదిగ , ఎంఎస్పి నాయకుడు వెంకన్న మాదిగ, ఎంఎస్పి జిల్లా నాయకురాలు రజిత, మంద సావిత్రి, పులి సోమయ్య మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలి



### విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలి

### జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా

భూపాలపల్లి సూర్య ప్రతినిధి ఏప్రిల్ 03 మేజర్ న్యూస్: ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలనిమన స్కూల్, మన పిల్లలు బంగారు భవిష్యత్తు కోసం చేపడుతున్న పాఠశాలల్లో పనులను పాఠశాలలు పున:ప్రారంభం నాటికి పూర్తి చేసి కొత్తదనం కనిపించాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా తెలిపారు. బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయపు సమావేశపు హాలులో ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పన, ఏకరూప దుస్తులు (యూనిఫామ్స్) కుట్టుట, మరుగుదొడ్ల నిర్మాణం, మరమ్మత్తులు, విద్యుత్ సౌకర్యం తదితర అం శాలపై యంపిడిఓలు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఏపియంలు, జిల్లా, మండల మహిళా సమాఖ్యల అధ్యక్ష, కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గురువారం మండలస్థాయిలో అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ చైర్మన్లు, మండల ప్రత్యేక అధికారులు, యంపిడిఓలు, యంపిఓలు, ఇంజనీరింగ్, మండల విద్యాశాఖ అధికారులు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఏపియంలు, మహిళా సమాఖ్యల అధ్యక్ష, కార్యదర్శులతో సమావేశం నిర్వహించి పాఠశాలల్లో కల్పించాల్సిన మౌలిక సదుపాయాలు కల్పనపై సమావేశం నిర్వహించాలని తెలిపారు. ప్రతి పాఠశాలను పరిశీలించి చేపట్టాల్సిన పనులకు అంచనా ప్రతిపాదనలు తయారు చేసి వారంలో నివేదికలు అందచేయాలని అన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీలు ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పన పనులు చేపట్టాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యుత్, మంచినీరు, మరుగుదొడ్లు, మరమ్మత్తులు వంటి మౌలిక సదుపాయాలు కల్పించి పాఠశాలాలను



సుందరంగా, ఆహ్లదకరంగా తయారు చేయాలని తెలిపారు. గ్రామంలోని మహిళా సంఘాల ద్వారా విద్యార్థులకు ఏకరూప దుస్తులు (యూనిఫామ్స్) కుట్టించాలని అన్నారు. పాఠశాలల్లో పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించి పరిసరాలు పరిశుభ్రం చేసి ఆహ్లాదకరంగా తయారు చేయాలని తెలిపారు. పాఠశాలలో మురుగునీరు నిలిచే ప్రాంతాలను గుర్తించి మురుగునీరు నిల్వలు లేకుండా పరిశుభ్రం చేయాలన్నారు. జిల్లా వ్యాప్తంగా 450 ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయని వాటిలో 149 పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించడం జరిగిందని, మిగిలిన 301 పాఠశాలలను అమ్మ ఆదర్శ పాఠశాల కమిటిల ద్వారా మౌలిక సదుపాయాలు కల్పనకు పనులు చేపట్టాలని తెలిపారు. ఈ సమావేశంలో జడ్పి సీఈవో విజయలక్ష్మి, డి ఆర్ డి ఓ నరేష్, జిల్లా విద్యాశాఖ అధికారి రామ్ కుమార్, డిపిఓ నారాయణరావు, సెక్టోరల్ అధికారి కిషన్ రావుతో పాటు మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, జల మహిళా సమాక్య అధ్యక్ష కార్యదర్శులు బండారి మంజుల, స్వరూప, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఏపీఎంలు తదితరులు పాల్గొన్నారు.



## ఉపాధి హామీ పథకాన్ని సద్వినియోగ పరుచుకోవాలి: ఏపీవో హరీష్

మలహార్ రావ్, ఏప్రిల్ 3 మేజర్ న్యూస్ సూర్య: మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని ప్రతి ఒక్క లబ్ధిదారులు సద్వినియోగపరుచుకోవాలని ఏపీఓ హరీష్ తెలిపారు. బుధవారం రోజున మల్లారం గ్రామపంచాయతీ పరిధి లోని చెరువు పూడికతీత పనులను పరిశీలించారు. ఈ ఆర్థిక సంవత్సరంలో దినసరి వేతనం272 నుండి 300 రూపాయలకు పెంచిన క్రమంలో ఈ యొక్క అవకాశాన్ని సద్వినియోగపరుచుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన పెద్దపల్లి జెడ్పీ చైర్మన్ పుట్ట మధు



మలహార్ రావ్, ఏప్రిల్ 3 మేజర్ న్యూస్ సూర్య: మండల కేంద్రంలోని తాడిచెర్ల గ్రామానికి చెందిన కౌటం స్వరూప మల్లయ్య దంపతుల కుమార్తె శిరీష సంతోష్ కుమార్ల పెళ్లి వివాహ వేడుకలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన పెద్దపల్లి జడ్పీ చైర్మన్ పుట్ట మధు వారి వెంట ఎంపీటీసీ రావుల కల్పన మొగిలి, బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు అన్నంనేని మధు, మాజీ సర్పంచ్ బూడిద మల్లేష్, నాయకులు మేడగాని సాంబయ్య, రమేష్, శ్రీను, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన దంపతులను ఆశీర్వదించిన కాంగ్రెస్ నాయకులు



ఖానాపూర్ మర్చి 03, సూర్య న్యూస్ : ఖానాపూర్ మండలంలోని రంగాపురం గ్రామంలొ మెరుగు పాపమ్మ చంద్రయ్య దంపతుల ప్రథమ పుత్రుడు మెరుగు రాజ్ కుమార్ భవాని పెళ్లికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన గ్రామ పార్టీ అధ్యక్షులు పిండి కుమార్ మరియు యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మరియు యూత్ కాంగ్రెస్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వధూవరులను ఆశీర్వదించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



పర్వతగిరి (మార్చి 3 )సూర్య న్యూస్: పర్వతగిరి మండలం లోని పెద్ద తండా గ్రామ పార్టీ అధ్యక్షుడు మంజీ నాయక్ కూతురు వివాహంలో పాల్గొని వధూవరులను మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు ఆశీర్వదించారు. వధూవరులు మహేశ్వరి దేవేందర్ లకు నూతన వస్త్రాలను బహుకరించారు.ఈ కార్యక్రమానికి సీనియర్ నాయకులు మాజీ జెడ్పిటిసి మేడిశెట్టి రాములు ఇచ్ఛిట పర్వతగిరి చైర్మన్ మనోజ్ గౌడ్ ఎంపీపీ కమలాపంతులు జిల్లా కోప్టెడ్ సభ్యులు మహమ్మద్ సర్వర్ అన్నారం మాజీ సర్పంచ్ బాబు యాకయ్య బాలు తండా నాయకులు తదితరులు పాల్గొన్నారు

## రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు ఎపిఎం అప్పారావు



మంగపేట, ఏప్రిల్ 3, సూర్య(మేజర్ న్యూస్):రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని ఐకెపి ఏపిఎం అప్పారావు అన్నారు. ములుగు జిల్లా మంగపేట మండలంలోని రమనక్కపేట, మల్లూరు, గంపోనిగూడెం గ్రామాల్లో బుధవారం సెర్ప్ డిఆర్ డిఏ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయగా ఏపిఎం అప్పారావు ముఖ్య అతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. కార్యక్రమంలో ఐకెపి సిసిలు జనార్దన్ , శ్రీను, విఓఏలు కల్పన తదితరులు పాల్గొన్నారు.

# జన జాతర సభను విజయవంతం చేయాలి

## బలరాం నాయక్ గారిని అత్యధిక మెజారిటీతో గెలిపించుకోవాలి

### ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి

నర్సంపేట : మేజర్ న్యూస్ (సూర్య ): హైదరాబాద్ లోని తుక్కుగూడలో రాజీవ్ గాంధీ ప్రాంగణంలో నిర్వహించే జన జాతర బహిరంగ సభకు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో విజయవంతం చేయాలని స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి కోరారు. బుధవారం పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం





నందు ఏర్పాటుచేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్యే దొంతి మాట్లాడుతూ ఈనెల 6వ తేదీన తుక్కుగూడలోని రాజీవ్ గాంధీ ప్రాంగణంలో నిర్వహించే జన జాతర బహిరంగ సభకు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని,రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి బలరాం నాయక్ కి నర్సంపేట నియోజకవర్గం నుంచి అత్యధిక మెజారిటీ ఇచ్చి ఎంపీగా గెలిపించే బాధ్యత మనదేనని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు కార్యకర్తలు, యూత్ కాంగ్రెస్ నాయకులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## కోనాపురంలో దాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

చెన్నారావుపేట (సూర్య మేజర్ న్యూస్): గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో మహిళా సంఘ సభ్యులు కోనాపురం గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ ముక్కెర ఈశ్వర్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రైతులకు తెలంగాణ ప్రభుత్వం నేరుగా మద్దతు ధరను అందించాలని కోనాపురం గ్రామంలో కొనుగోలు సెంటర్ ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఏ గ్రేడ్ ధాన్యానికి రూ. 2 వేల 203, కామన్ గ్రేడ్ ధాన్యానికి రూ. 2వేల 183 కేటాయించిదని నాణ్యత ప్రమాణాలు పాటించి రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు.రైతులకు వారు పండించిన ధాన్యం కొనుగోలుకు భరోసా కల్పించడానికి డిఆర్డిఓ కౌసల్యా దేవి



సూచనల మేరకు ముందస్తుగా ఈ సెంటర్లను ప్రారంభించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ కోఆర్డినేటర్లు శ్రీలత, కట్టయ్య, కొనుగోలు కేంద్ర నిర్వాహకులు రజిత, రమ, సుజాత, హైమ, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## మరిపెడ మండల ప్రెస్ క్లబ్ కమిటీ ఎన్నిక


### అధ్యక్షుడిగా రియాజ్ పాష, కార్యదర్శిగా వీరాంజి



మరిపెడ,ఏప్రిల్ 03,మేజర్ న్యూస్(సూర్య): మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల ప్రెస్ క్లబ్ నూతన కమిటీని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు సీనియర్ జర్నలిస్టులు, ఎన్నికల అబ్జర్వర్లు శ్రీరంగం శ్రీనివాస్, గాడిపల్లి శ్రీశైలం తెలిపారు. ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షుడు గంధసిరి ఉప్పలయ్య(సాక్షి), అధ్యక్షుడు మహ్మద్ రియాజ్ పాషా(స్పాట్ వాయిస్), ప్రధాన కార్యదర్శి రాంపెల్లి విరాంజి (ఎన్ టీవీ) ఉపాధ్యక్షులు బోడ నాగేందర్ (వార్త), మూడ్ శ్రీ కుమార్(నిజం), సహాయ కార్యదర్శులు ఎం. మహేందర్(స్వతంత్ర), షేక్ షానవాజ్(గౌతమ్), మాలోత్ తిరుపతి(సూర్య), ట్రెజరర్ మచ్చ రాజేష్(వెలుగు), ఆర్గనైజింగ్ సెక్రటరీ జిన్నా లచ్చయ్య(నవతెలంగాణ), సహాయ సెక్రెటరీ పోతుల గోవర్ధన్(మన తెలంగాణ), కార్యవర్గ సభ్యులు ఎం సంజీవ(రాజ్ న్యూస్), బోడ శ్రీను(జ్యోతి), బోడపట్ల వెంకన్న(వాస్తవం), వీవీ నర్సింహారెడ్డి(లోకల్), బీఎస్ రాజు(కాకతీయ), కే సాయికుమార్ (పల్లెవాణి) కమిటీ గౌరవ సలహాదారులుగా శ్రీరంగం శ్రీనివాస్(ఈనా డు), గాడిపల్లి శ్రీశైలం(ఆంధ్రజ్యోతి), పి.వేణుగోపాల్ (సాక్షి రూరల్), షేక్ సత్తార్ పాషా( వరంగల్ వాయిస్), గంధసిరి రవి (ముద్ర), భర్తారపు వెంకటమల్లేషం(ప్రజాతంత్ర) ఎన్నికైనట్లు ఎన్నికల అబ్జర్వర్లు తెలిపారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు మహ్మద్ రియాజ్ పాషా మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి ఏకగ్రీ వంగా ఎన్నిక చేసినందుకు అందరికి కృతజ్ఞతలు తెలిపారు. జర్నలిస్టుల సమస్యల సాధనకు కృషి చేస్తాననని, సమస్యల సాధనకు, వర్కింగ్ జర్నలిస్టులకు ప్రత్యేక శిక్షణ తరగతుల ఏర్పాటుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు షేక్ అక్తర్ పాష, వంకాయలపాటి తిరుమలరావు, ఐ రాజేష్, ఆర్ వెంకటేశ్వర్లు, ఉమేష్, మహిబాబు, సురేష్, తదితరులు పాల్గొన్నారు.







# పార్లమెంట్ ఎన్నికల్లో మతోన్మాద బిజెపిని ఓడించాలి

### సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు సూడి కృష్ణారెడ్డి

నర్సంపేట మేజర్ న్యూస్ (సూర్య ): రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో మతోన్మాద బీజేపీని చిత్తుగా ఓడించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు సూడి కృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. పట్టణంలోని కాకతీయ నగర్ లో పేదలు ఇండ్లు నిర్మించుకొని మూడు సంవత్సరాలు పూర్తి చేసుకుని నాలుగో సంవత్సరం కి అడుగుడుతున్న సందర్భంగా వార్షికోత్సవ సభ సిపిఎం పట్టణ కార్యదర్శి హన్మకొండ శ్రీధర్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది꠰ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర కమిటీ సభ్యులు సూడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ దేశంలో బిజెపి అధికారంలోకి వచ్చి 10 సంవత్సరాలు పూర్తవుతున్నప్పటికీ అట్టడుగుల ఉన్నటువంటి వ్యవసాయ కార్మికులు దళితులు పేదలు కార్మికులు అలాగే నిరుద్యోగం విద్య వైద్యం లాంటి అనేక సమస్యలను విస్మరిస్తూ ఈ దేశంలో ప్రజలు నిర్మించుకున్నటువంటి ప్రభుత్వ రంగ సంస్థలైన ఎల్ఐసి బ్యాంకింగ్ బిఎస్ఎన్ఎల్,విమానయాన, రైల్వేలను, బొగ్గు ఉత్పత్తి చేసే సంస్థలను ప్రైవేటు వ్యక్తులకు అప్పనంగా అప్పజెప్పడం కోసం ప్రైవేటు కరణ చేయడానికి కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పూనుకుందని అందులో భాగంగానే ప్రభుత్వ రంగ సంస్థలను మొత్తంగా కారుచౌకగా ఆధాని కంపెనీకి






అప్పగిస్తుందని అన్నారు. రైతు వ్యతిరేక చట్టాలను తీసుకువస్తూ రైతులను నష్టం చేసే విధంగా ప్రయత్నం చేస్తుందని, కానీ రైతు పోరాటాలకు తలొగ్గి రైతు వ్యతిరేక నల్ల చట్టాలను రద్దు చేసిందని కానీ ఆ ప్రమాదం ఇంకా పొంచి ఉందని ప్రజలు రైతులు గుర్తించాలని ఆయన కోరారు. ఒకపక్క విద్య వైద్యానికి నిధుల కేటాయించకుండా నిర్లక్ష్యం చేస్తూ వెనుకబడిన తరగతుల విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసిస్తే వారికి ఉద్యోగ కల్పన చేయడంలో ఈ ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందని అందుకే దేశంలో నిరుద్యోగ సమస్య విలయతాండం చేస్తుందని,ఈ సమస్యలన్నింటిని పరిష్కరించే బాధ్యతల నుండి బిజెపి తప్పుకుంటుందని ప్రజలను మతం వైపు మత భావాల వైపు ఆలోచింపజేసే విధంగా వారికున్నటువంటి మౌలిక సమస్యలను ప్రజలు గుర్తుంచుకోకుండా వారి ఆలోచనల మీద మత భావాలను బలవంతంగా చొప్పిస్తూ ఈ దేశంలో తన పరిపాలన కొనసాగించడం కోసం ఎంతటి నీచానికైనా ఒడిగట్టే బిజెపిని ఈ ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పాలని ఆయన పిలుపునిచ్చారు. దేశంలో రాష్ట్రంలో పార్లమెంటు అసెంబ్లీలో కమ్యూనిస్టుల ప్రాబల్యం తగ్గిన తర్వాత ప్రజల హక్కులు ప్రజాతంత్ర వాదుల వాదనలకు సమస్త ప్రజానీకానికి సంబంధించిన అనేక సమస్యలను ప్రస్తావించగలిగే కమ్యూనిస్టులు చట్టసభల్లో లేకపోవడం ప్రజలందరికీ తీవ్ర నష్టమని దీన్ని ప్రజలు గమనించాలని కోరారు. ఈ కార్యక్రమం లో సిపిఎం వరంగల్ జిల్లా కార్యదర్శి చింతమల రంగయ్య, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఈసంపెల్లి బాబు, కోరబోయిన కుమారస్వామి, ములుగు జిల్లా సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బీరెడ్డి సాంబశివ, సిపిఎం పట్టణ నాయకులు, కందికొండ రాజు,మండల అశోక్ నాయకులు జగన్నాథం కార్తీక్, కలకోట అనిల్, ఎండి ఫరిదా,వజ్జంతి విజయ, బిట్ర స్వప్న, ఉదయగిరి నాగమణి, ఇంద్ర, విలియం కేరి, లక్ష్మి, యాకలక్ష్మి, ఐటిపాముల వెంకన్న, కొండి మల్లయ్య,తోటకూరి రజిత, మల్లేష్, మహేష్, రజిత,రాణి, ప్రభ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలను మోడల్ స్కూల్స్‌గా

# తీర్చి దిద్దేందుకు చర్యలు చేపట్టాలి



### ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలి

### పోలింగ్ కేంద్రాలలో సమస్యలు లేకుండా చర్యలు చేపట్టాలి

### తాగునీటి సమస్యలు తలెత్తకుండా అధికారులు చర్యలు చేపట్టాలి

### హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

హనుమకొండ సూర్య ప్రతినిధి,ఏప్రిల్ 03, మేజర్ న్యూస్: ప్రతి మండలంలోని పాఠశాలలను మోడల్ స్కూల్స్‌గా తీర్చి దిద్దేందుకు చర్యలు చేపట్టాలని హను మకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అధికారులను ఆదేశించారు. బుధవా రం హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఆరోగ్య కేంద్రాలు, గ్రామాల్లో తాగునీటి సరఫరాకి సంబంధించిన యాక్షన్ ప్లాన్ , ధాన్యం కొనుగోలు కేంద్రాల పరిశీలన , పోలింగ్ కేంద్రాలలో కనీస సదుపాయాల కల్పన పై మండల ప్రత్యేక అధికారులు, ఎంఈఓలు, ఇంజనీరింగ్ అధికారులు , పలు మహిళా సమైఖ్య అధ్యక్షులతో సమీక్ష సమావేశంనిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన కు చర్యలు చేపట్టాలని సూచించారు. పాఠశాలల్లో ముందుగా మైనర్ రిపేర్లని పూర్తి చేయాలని పేర్కొన్నారు. పాఠశాలల్లో ఒక్కో పని ని పూర్తి చేస్తూ మే నెల నాటికి అన్ని పనులను పూర్తి చేయాలని సూచించారు. ప్రతి పాఠశాల ను మోడల్‌గా తీర్చిదిద్దాలని తెలిపారు. పాఠశాలల్లో బాలికల కోసం టాయిలెట్ల నిర్మాణం, మరమ్మతు పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. మహి ళా సమాఖ్య గ్రూప్ అధ్యక్షులు పాఠశాలలను సందర్శించి పరిశీలించి వాటికి కావాల్సిన పనులను మొదలు పెట్టాలని పేర్కొన్నారు.ఏఏ సమస్యలు ఉన్నాయో వాటిని పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టాలని తెలిపారు. అర్బన్ ప్రాంతంలో అధికారులు ప్రత్యేక దృష్టిని సారించాలన్నారు. గతంలో పలు పాఠశాలల్లో పనుల నిమిత్తం మన ఊరు మన బడి కార్యక్రమం కింద మంజూరు చేయ డం జరిగిందని పూరైన పనులను వదిలి పెట్టి మిగితా పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. పాఠశాలల్లో ఏయే పనులను పూర్తి చేయాలో ఇం జనీరింగ్, ఎంపిడిఓ , ఎంఈఓ ఇతర అధికారులు సమన్వయంతో పనులు పూర్తి చేయాలని అన్నారు.



#### ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలి....

జిల్లాలోని అన్ని మండలాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను నాలుగో తేదిన తప్పకుండా ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అధికారులను ఆదేశించారు. అదేవిధంగా పాఠశాలల్లో కేటాయించిన పోలింగ్ కేంద్రాలలో విద్యుత్ , తాగు నీరు , టాయిలెట్స్ , ర్యాంపు, ఇతర కనీస సదుపాయాలు ఉండే విధంగా చర్యలు చేపట్టాలని కలెక్టర్ సిక్తా పట్నాయక్ అధికారులకు సూచించారు. ఏ పోలింగ్ కేంద్రంలోనూ సమస్యలు లేకుండా చర్యలు చేపట్టాలన్నారు.

#### తాగునీటి సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపట్టాలి...

వేసవి కాలం దృష్ట్యా తాగు నీటి సమస్యలు తలెత్తకుండా అధికారులు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. మైనా మరమ్మత్తు పనులు ఉంటే త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. వేసవి కాలం దృష్ట్యా ఈజీఎస్ పనులు జరుగుతున్న ప్రాంతాల్లో ఓఆర్ఎస్ ప్యాకెట్ల తో పాటు అవసరమైన మందులు ఉండే విధంగా చర్యలు చేపట్టాలని అన్నారు. సమావేశంలో అడిషనల్ కలెక్టర్ రాధిక గుప్తా, వెంకట్ రెడ్డి, డిఈఓ డాక్టర్ అబ్దుల్ హై, జడ్పీ సీఈఓ విద్యాలత, డిఆర్డిఓ నాగ పద్మజ, డిపిఓ లక్ష్మీ రమాకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## చల్లా దంపతులకు వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపిన బీఆర్ఎస్ నేతలు



పరకాల, ఏప్రిల్ 03, సూర్య న్యూస్: పరకాల నియోజకవర్గంలోని బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు బుధవారం మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి జ్యోతి దంపతులకు హనుమకొండలోని వారి నివాసంలో కలిసి పెళ్లి రోజు శుభాకాం క్షలు తెలిపారు. శాలువలతో ఘనంగా సన్మానించి పుష్పగుచ్ఛం అందచేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



## లింగగిరిలో చలివేంద్రం ప్రారంభం



చెన్నారావుపేట (సూర్య మేజర్ న్యూస్): మండలంలోని లింగగిరి గ్రామంలో గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేం ద్రాన్ని బుధవారం ప్రారంభించారు. ప్రజల దాహార్తిని తీర్చడానికే గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు గ్రామపంచాయతీ కార్యదర్శి శ్యాం ప్రసాద్ తెలిపారు. ఈ చలివేంద్రాన్ని వేసవిలో ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ మాదారపు భాస్కర్, పరకాల రాజన్న, గ్రామ కారోబార్ దాసరి రమేష్, గ్రామపంచాయతీ సిబ్బంది పసునూరి సదయ్య, మాదారపు స్వామి, కమలాకర్, తదితరులు పాల్గొన్నారు.

## మిత్రుని కుటుంబానికి ఆర్థిక చేయూత



చిట్యాల, ఏప్రిల్ 3 మేజర్ న్యూస్: మండలంలోని జడల పేట గ్రామ పంచాయతీ పరిధి గాంధీ నగర్ చెందిన బొట్ల రమేష్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. జనగామ గురుకుల ఇంటర్మీడియట్ మిత్ర బృందం మంగళవారం మృతి చెందిన స్నేహితుని కుటుంబాన్ని పరామర్శించి 20,500/- రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించారు. కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ అన్ని విధాలుగా అండగా ఉంటామని ఇంటర్మీడియట్ మిత్ర బృందం హామీ ఇచ్చారు.

## టెట్ పరీక్ష ఫీజును తగ్గించాలి

### బానోత్ రమేష్ నాయక్



మరిపెడ,ఏప్రిల్ 03,మేజర్ న్యూస్ (సూర్య): భారీగా పెంచిన టెట్ ఫీజును తగ్గించాలని నిరు ద్యోగులపై భారాన్ని తగ్గించాలని బానోతు రమేష్ నాయక్ డిఎడ్ బిఎడ్ సంఘం రాష్ట్ర నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావే శంలో ఆయన మాట్లాడుతూ నిరుద్యోగులు వేల రూపాయలు ఖర్చు చేసి కోచింగ్ లు తీసుకొని ప్రభుత్వ అసమర్థ వల్ల పరీక్ష రాయలేకపోయారని ఆవేదన వ్యక్తం చేశారు.దీంతో నిరుద్యోగులు ఆర్దికంగా మానసికంగా నష్టపోతారని వారందరికీ న్యాయం జరగాలంటే టెట్ దరఖాస్తు ఫీజును తగ్గించాలని డిమాండ్ చేశారు.గతంలో ఒక పేపర్ కు అని 300,రెండు పేపర్లకు గాను 400 రూపాయలు ఫీజు ఉండేదని ప్రస్తుత నోటిఫికేషన్ లో మాత్రం ఏకంగా ఐదు రెట్లు పెంచి 2000 రూపాయలు వసూలు చేయడం వలన నిరుద్యోగులకు భారంగా మారిందని పేర్కొన్నారు. గతంలో టెట్ అర్హత సాధించిన అభ్యర్థులు సైతం ఎక్కువ మార్కుల కోసం మరోసారి టెట్ రాయలనుకునే అభ్యర్థులకు ఫీజు అధిక భారంగా మారిందని తెలిపారు. ఇప్పటికీ నా అంచనా ప్రకారం 40 వేల మంది టెట్ కి అప్లై చేశారు ఇంకా 4,5 లక్షల మంది ఫీజు కోసం ఎదురు చూస్తున్నారని గతంలో ఇచ్చిన మాట ప్రకారం మేము అధికారంలో వస్తే ఎటువంటి పోటీ పరీక్షలకు ఫీజు ఉండదని చెప్పిన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఫీజులు వసూలు చేస్తుందని దుయ్యప ట్టారు. ఇప్పటికీ పెంచిన ఫీజును తగ్గించి ఎస్టి,ఎస్సీ,వికలాంగులకు ఫీజు లో ప్రత్యేక రాయితీ ఇవ్వాలని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# నిబంధనల ప్రకారం పక్కాగా ధాన్యం కొనుగోలు ప్రక్రియ చేపట్టాలి



**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

**ధాన్యం కొనుగోలు కేంద్రాలలోనే**

**రైతులకు ట్రక్ షీట్ అందించాలి**

**ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహకులకు శిక్షణ**

**జిల్లా వ్యాప్తంగా 144 ధాన్యం కొనుగోలు కేంద్రాలు**



ములుగు, సూర్యప్రతినిధి ఏప్రిల్ 3 (మేజర్ న్యూస్): జిల్లాలో పండించిన ప్రతి నాణ్యమైన గింజను ప్రభుత్వ నిబంధనల ప్రకారం పక్కాగా కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్ మహేందర్ జితో కలిసి ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు నిర్వహించిన శిక్షణ అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో యాసంగి ధాన్యం కొనుగోలు ప్రక్రియ పూర్తి స్థాయిలో నిబంధనల ప్రకారం కట్టుదిట్టంగా జరగాలని, జిల్లాలో దాదాపు 85 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యంగా 144 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రం పరిధిలో ఉన్న రైతుల వివరాలు, రైతులు సాగు చేసిన భూ విస్తీర్ణం వివరాలు, వచ్చే పంట దిగుబడి వివరాలు ముందస్తుగా తెలుసుకోవాలని, షెడ్యూల్ ప్రకారం నాణ్యమైన ధాన్యాన్ని రైతులు కొనుగోలు కేంద్రాలకు తీసుకుని వచ్చే విధంగా చూడాలని కలెక్టర్ అన్నారు. జిల్లా వ్యాప్తంగా పూర్తిస్థాయిలో 144 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని, రైతులు తమ ధాన్యాన్ని ఆరబెట్టుకొని 17కంటే తక్కువ తేమ శాతంతో కొనుగోలు కేంద్రాలకు తీసుకొని రావాలని, రైతుల ధాన్యం నాణ్యతను వ్యవసాయ విస్తరణ అధికారులు పరిశీలించి ధ్రువీకరించాలని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రంలో అవసరమైన మేర ప్యాడి క్లీనర్ లను ఏర్పాటు చేశామని, ధాన్యాన్ని తప్పనిసరిగా ప్యాడి క్లీనర్లతో శుభ్రం చేసిన తర్వాత మాత్రమే కొనుగోలు చేయాలని, ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు ట్రక్ షీట్ అందించాలని, రైస్ మిల్లుల వద్ద ఎటువంటి కటింగ్ విధించడానికి వీలులేదని కలెక్టర్ స్పష్టం చేశారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో డిజిటల్ వేయింగ్ యంత్రాలను మాత్రమే వినియోగిస్తున్నామని, వాటి పనితీరును జిల్లా తూనికలు, కొలతల శాఖ అధికారి తనిఖీ చేయాలని కలెక్టర్ సూచించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద హమాలీల కొరత ఏర్పడితే వెంటనే సమాచారం అందించాలని, సకాలంలో కొనుగోలు చేసిన ధాన్యాన్ని రైస్ మిల్లులకు తరలించాలని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రానికి వచ్చే గన్ని బ్యాగుల నాణ్యతను ధాన్యం కొనుగోలు కేంద్రం నిర్వాహకులు పరిశీలించాలని, ఎంఎల్ఎస్ పాయింట్ వద్ద సైతం గని బ్యాగుల నాణ్యత పరిశీలించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద నిరంతర విద్యుత్ సరఫరా ఉండాలని, సమస్య ఏదైనా ఏర్పడితే వెంటనే ఎలక్ట్రిషియన్ అందు బాటులో ఉండే విధంగా చూసుకోవాలని కలెక్టర్ సూచించారు. యాసంగి ధాన్యం కొనుగోలు ప్రక్రియలో రైతులకు ఎక్కడ, ఎలాంటి నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలని, కొనుగోలు ప్రక్రియలో ఉత్పన్నమయ్యే సమస్యలను ఎప్పటి కప్పుడు తెలియజేయాలని కలెక్టర్ తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ప్యాడ్ క్లీనర్లు పెట్టకపోయినా, వాటిని సరిగా వినియోగించకపోయినా, రైస్ మిల్లుల వద్ద కోత పెట్టినా, ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద ట్రక్ షీట్ జారీ చేయకపోయినా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, మొదటి రోజు నుంచి నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా నిర్వహించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సివిల్ సప్లై మేనేజర్ రాంపతి, డిఏవో విజయ్ చంద్ర, డిసిఓ సర్దార్ సింగ్, బాలస్వామీ ఆడిషనల్ డిఆర్డిఎ, రవికుమార్ జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి, ఎల్ డియం రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కడియం శ్రీహరి రాజకీయ ప్రస్థానంలో అడుగడుగున కుట్రలే

హనుమకొండ టౌన్, ఏప్రిల్ 3, మేజర్ న్యూస్ : కడియం శ్రీహరి 40 ఏళ్ల రాజకీయ ప్రస్థానంలో అడుగడుగునా కుట్రలు పన్నుతూ రాజకీయంగా ఎదిగారని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ అన్నారు.హన్మకొండలోని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంద కృష్ణ మాదిగ మాట్లాడుతూ మాదిగ నాయకులు తాటికొండ రాజయ్య, ఆరూరి రమేష్, పసునూరి దయాకర్ ఎదుగుదల ను కడియం శ్రీహరి అడ్డుకున్నారని అన్నారు. కడియం శ్రీహరి 40 ఏళ్ల రాజకీయ ప్రస్థానంలో తోటి నాయకుల ఎదుగుదలను జీర్ణించుకోలేక కుట్రలు చేసిన సందర్భాలు అనేకం ఉన్నాయన్నారు. ఇప్పుడు కూడా తన బిడ్డ కడియం కావ్య భవిష్యత్తు గురించి ఆలోచిస్తున్నారు కానీ మాదిగ సామాజిక వర్గం అభివృద్ధి కోసం ఆలోచించడం లేదని అన్నారు.రేవంత్ రెడ్డికి కడియం శ్రీహరి తెదేపాలో మంచి సాన్నిహిత్యం ఉంది అందుకే కడియం కావ్య కు కాంగ్రెస్ పార్టీ నుండి ఎంపీ టికెట్ దక్కింది అన్నారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం అహర్నిశలు కృషి చేసిన మాదిగ సామాజిక వర్గంలోని నేతలను కాదని కాంగ్రెస్ పార్టీలో కనీసం సభ్యత్వం లేని కడియం కావ్య కు టికెట్ ఎలా ఇచ్చారని ప్రశ్నించారు. అన్ని వర్గాల మద్దతుతో ఎమ్మార్పీఎస్ ముందుకు పోతుందన్నారు. గతంలో కడియం శ్రీహరికి ఎన్నికల్లో ఎమ్మార్పీఎస్ మద్దతు ఇచ్చింది నిజం కాదా అని ప్రశ్నించారు. 1996- 97 లోనే మాదిగ ఉద్యమాన్ని కడియం శ్రీహరి దెబ్బతీశారని ఆరోపించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర, జిల్లా స్థాయి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సిద్ధార్థలో విద్యార్థి అదృశ్యం...!



చెన్నారావుపేట (సూర్య మేజర్ న్యూస్): మండల కేంద్రంలోని సిద్ధార్థ గురుకుల హై స్కూల్ పాఠ శాలలో విద్యార్థి అదృశ్యమైన సంఘ టన బుధవారం వెలుగులో కి వచ్చిం ది. పోలీసుల కథనం ప్రకారం... మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం మూడు గుడిసెల తండా గ్రామ శివారు కోబల్ తండా కు చెందిన బోడ గణేష్ సిద్ధార్థ గురు కుల హై స్కూల్ హాస్టల్ లో ఉంటూ 8వ తరగతి చదువుతున్నాడు. ఈ నెల 1వ తేదీన సాయంత్రం 4:30 గంటల నుండి హాస్టల్లో కనపడకుండా అదృశ్యమయ్యాడు. బంధువుల ఇల్లు, చుట్టుప్రక్కల గ్రామాల్లో అతని ఆచూకీ కోసం వెతికిన దొరకలేదు. బుధవారం విద్యార్థి తండ్రి బోడ వెంకన్న ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు చెన్నారావుపేట ఎస్ఐ గూడ అరుణ్ కుమార్ తెలిపారు.

## ఈవీఎంలు, వీవీ ప్యాట్ల మొదటి దశ

# ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి






### హన్మకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

హనుమకొండ సూర్య ప్రతినిధి, ఏప్రిల్ 03, మేజర్ న్యూస్: లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఈవీఎంలు, వివిప్యాట్ల మొదటి దశ ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తయినట్లు హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ తెలిపారు. బుధవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు మొదటి దశ ర్యాండమైజేషన్ ను నిర్వహించారు. ఈ సందర్భంగా ర్యాండమైజేషన్ ప్రక్రియకు సంబంధించిన రికార్డులను రాజకీయ పార్టీల ప్రతినిధులకు అందజేశారు. ఈ సందర్భంగా హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ ర్యాండమైజేషన్లో భాగంగా జిల్లాలోని పరకాల నియోజకవర్గానికి సంబంధించి 239 పోలింగ్ కేంద్రాలకు గాను 298 బ్యాలెట్ యూనిట్లు, 298 కంట్రోల్ యూనిట్లు, 334 వివిప్యాట్లు, అదేవిధంగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గానికి సంబంధించి 244 పోలింగ్ కేంద్రాలకు గాను 305 బ్యాలెట్ యూనిట్లు, 305 కంట్రోల్ యూనిట్లు, 341 వివిప్యాట్లను కేటాయించడం జరిగిందని పేర్కొన్నారు. సువిధ యాప్, పోస్టల్ బ్యాలెట్ , తదితర ఎన్నికలకు సంబంధించిన అంశాలను గురించి జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ రాజకీయ పార్టీల ప్రతినిధులకు చర్చించారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్లు రాధిక గుప్తా, వెంకట్ రెడ్డి, ట్రైనీ కలెక్టర్ శ్రద్ధా శుక్లా, డీఆర్వో వై. వి. గణేష్, హనుమకొండ, పరకాల ఆర్డీవోలు వెంకటేష్, డాక్టర్ కె. నారాయణ, హనుమకొండ తహసిల్దార్ విజయ్ కుమార్, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ ప్రసాదరావు, కలెక్టరేట్ ఏవో సత్యనారాయణ, నాయబ్ తహసీల్దార్ జె. శ్యామ్ కుమార్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు ఇ. వి. శ్రీనివాస్ రావు, రజినీకాంత్, మణి, శ్యామ్, నేహాల్, సయ్యద్ ఫైజుల్లా, జైపాల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.




## ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ (ఈవీఎం)ల మొదటి విడత

# ర్యాండమైజేషన్,(కేటాయింపు)ల పూర్తి

### జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

మహబూబాబాద్, టౌన్, ఏప్రిల్ 03, మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో బుధవారం జిల్లాలోని రాజకీయ పార్టీల ప్రతినిధులు, సంబంధిత ఎన్నికల అధికారుల సమక్షంలో ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ (ఈవీఎం)ల మొదటి విడత ర్యాండమైజేషన్, ఎన్నికల సంఘం సూచనల మేరకు పూర్తి ఆన్లైన్ విధానం ద్వారా కేటాయించినట్లు జిల్లా ఎన్నికల అధికారి తెలిపారు. ఈ కేటాయింపుల ద్వారా (689) బ్యాలెట్ యూనిట్స్, (689) కంట్రోల్ యూనిట్స్, (760) వీవీ ప్యాట్స్ ర్యాండమైజేషన్, ద్వారా సిగ్మెంట్లా వారిగా ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ (ఈవీఎం) గోడౌన్ నుండి అందరి సమక్షంలో సంబంధిత స్ట్రాంగ్ రూములకు పంపడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజకీయ పార్టీ ప్రతినిధులు ఎన్.సురేష్ నాయుడు, కాంగ్రెస్, మార్నేని వెంకన్న బిఆర్ఎస్, సిపిఎం సాదుల శ్రీనివాస్, బిజెపి కొమ్మల్ రెడ్డి, టిడిపి రమణ, ఆర్డిఓలు నరసింహారావు అలివేలు,ఎలక్షన్ సూపర్డెంట్ పవన్ కుమార్, డి.ఎస్.పి తిరుపతిరావు, సంబంధిత ఎన్నికల విభాగం సిబ్బంది పాల్గొన్నారు.



# ఘనంగా పోచమ్మ బోనాలు





చిట్యాల, ఏప్రిల్ 3 మేజర్ న్యూస్: మండల కేంద్రం లోని చింతలపల్లి గ్రామస్తులు బుధవారం పోచమ్మకు ఘనంగా మొక్కులు సమర్పించారు. ఉగాది పర్వ దినాన్ని పురస్కరించుకొని ముందస్తుగా పోచమ్మకు మొక్కులు సమర్పించడం ఆనవాయితీగా జరుగుతుంది. బుధవారం డప్పు చప్పుల నడుమ పిల్లా పాపలతో పెద్దలు, మహిళలు భక్తిశ్రద్ధలతో బోనాలు ఎత్తుకొని కోలాటాలు నృత్యాలు చేస్తూ ఊరేగింపుతో పోచమ్మ ఆలయానికి వెళ్లి మొక్కులు సమర్పించారు. పాడి పంటలు సమృద్ధిగా పండి పిల్లా పాపలతో ఆయురారోగ్యాలతో ఉండాలని పోచమ్మలను మొక్కుకున్నారు.



# ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకొని జిల్లాలో హెల్ప్ లైన్ సెంటర్ ఏర్పాటు



మహబూబాబాద్,టౌన్,ఏప్రిల్ 03, మేజర్ న్యూస్ (సూర్య): జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ఆదేశానుసారం, జిల్లా వైద్యా ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బి కళావతి బాయి, తీవ్రమైన ఎండల నేపాధ్యంలో జిల్లాలో హెల్ప్ లైన్ సెంటర్ ఏర్పాటు జరిగిందని ప్రత్యేకంగా 24 గంటల పాటు పనిచేసేలా హెల్ప్ సెంటర్ ఏర్పాటు చేశారన్నారు, ఎవరైనా వడదెబ్బకు గురి అయిన ఎండకు అపస్మారక స్థితి చేరుకున్న సమాచారాన్ని జిల్లా కేంద్రంలోని 9676621992 నెంబర్ కు తెలియజేస్తే తక్షణమే అందుబాటులో ఉన్న అంబులెన్స్ తో పాటు చికిత్సలు అందిస్తామని జిల్లా వైద్యాధికారిని బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

## చౌట్పర్తిలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



నడికూడ ఏప్రిల్ 03 ( సూర్య న్యూస్ ):దళారి వ్యవస్థను అరికట్టేందుకే వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని ఏపీఎం రమాదేవి అన్నారు. బుధవారం మండలంలోని చౌట్పర్తి గ్రామంలో సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆమె ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ, కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. రైతులు పండించిన పంటలకు ప్రభుత్వం గిట్టుబాటు ధర కల్పిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు రైతులు పాల్గొన్నారు.

# పనికిరాని ,పర్మిట్ లేని పాత బస్సులను నడుపుతున్న ప్రైవేట్ స్కూల్!!

**2020లోనే ముగిసిన బస్సు ఇన్సూరెన్స్, ఫిట్నెస్, టాక్సీ, బ్రేక్స్ వ్యాలిడిటీ**


**వ్యాలిడిటీ అయిపోయిన వ్యాన్లను తిప్పుతున్న స్కూల్ కరెస్పాండెంట్ రమేష్**

**నన్ను ఎవరు పట్టుకుంటారనే ధీమా... పట్టుకున్న అధికారులు అంత మా బంధువులే అనే ధైర్యం**

**ఇంత జరుగుతున్న నిమ్మకు నీరు ఎత్తని రవాణాశాఖ అధికారులు**




బయ్యారం ఏప్రిల్ 3 మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ జిల్లా, బయ్యారం మండలం కొత్తపేట గంధంపల్లి పరిధిలో నడుపుతున్న, అక్షర ప్రవేట్ స్కూల్ కరస్పాండెంట్ బోడ రమేష్ రవాణా శాఖ నియమ నిబంధనలకు విరుద్ధంగా, పర్మిట్లు లేని పాత బస్సులను నడుపుతున్నాడని పలువురు ఆరోపణలు చేస్తున్నారు.అయితే గత కొంతకాలంగా ప్రభుత్వ పాఠశాలలా కంటే ప్రవేట్ పాఠశాలలకే విద్యార్థినీ విద్యార్థులు ఎక్కువ వెళ్తున్నారు. దీనిని ఆసరాగా చేసుకుని లాభర్జనే ద్వేయంగా ఏజెన్సీ ప్రాంతంలో ఉండబడే గిరిజన ఆదివాసి ప్రజల దగ్గర అధిక ఫీజులు వసూళ్లు చేస్తూ, కనీస మౌలిక వసతులు కల్పించడం లేదని గ్రామస్తులు వాపోతున్నారు. అక్షర ప్రైవేట్ స్కూల్లో చదివే విద్యార్థిని విద్యార్థులను స్కూళ్లకు మరియు తిరిగి ఇంటికి పంపించేందుకు ఎక్కువగా మినీ బస్సులోనే వాడుతుంటారు. అయితే ఈ ప్రవేట్ పాఠశాలలో వాడే బస్సులకు రవాణా శాఖ నియమ నిబంధనల ప్రకారం ప్రతి సంవత్సరం పిట్ నెస్ సర్టిఫికేట్ తోపాటు పొల్యూషన్, పొందాల్సి ఉంటుంది. అలాగే పాఠశాల బస్సులను సులభంగా గుర్తించడానికి రెండు వైపులా పాఠశాల పేరు కనబడే విధంగా రాయించాలి. బస్సు లోపలి మరియు వెలుపల భాగం డ్రైవర్ ఫోన్ నెంబర్ వంటి వివరాలు, మరియు బస్సు కిటికీలకు గ్రిల్స్ పెట్టించాలి, స్కూల్ బస్సుల్లో ప్రయాణించే పిల్లల భద్రతను నిర్ధారించడానికి బాధ్యత మేనేజర్ ను పెట్టాల్సి ఉంటుంది... కానీ ఇవేమీ పట్టదు అన్నట్లు అక్షర ప్రవేట్ స్కూల్ కరస్పాండెంట్ బోడ రమేష్ రవాణా శాఖ నియమ నిబంధనలు ఉల్లంఘిస్తూ


Automated Online Services (AOS)
CONTRACT CARRIAGE PERMIT | EDUCATIONAL INSTITUTION | ALTERNATE ADDRESS ENTRY | VEHICLE TRANSFER INTIMATION
Enter Registration No.: AP36TA1979
Enter Last 5 Digits of Chassis Number: 14452
Captcha :* 251503
251503
GET DETAILS CLEAR
AP36TA1979
FC/2334/2019/TS026
TS003/7664/EIP/2014
EDUCATIONAL INSTITUTE PERMIT
4050.00
123
0006048191
Class of Vehicle: EDUCATION INSTITUTE BUS
FC Issued by: BHADRU NAIK BANOTH-RTA MAHABUBABAD
Permit Issued By: RTA MAHABUBABAD
Tax Paid On: 01/10/2018
Issued by: SRI SAI
Company: SELECT
Powered by CMS Computers Ltd

2020 సంవత్సరంలోనే అయిపోయిన పిట్ నెస్, ఇన్సూరెన్స్, బ్రేక్స్ వ్యాలిడిటీ అయిపోయిన బస్సులను ఉపయోగిస్తూ చిన్నపిల్లల ప్రాణాలతో చెలగాటమాడుతున్నాడని విద్యార్థుల తల్లిదండ్రులు విమర్శలు చేస్తున్నారు. బస్సుల సంగతి అటుంచితే ఆటోలు, టాటా ఏసీలు, వ్యాన్లుకు ఫిట్ నెస్ సర్టిఫికెట్ లేకుండానే విద్యార్థులను ఇంటికి పంపిస్తున్నారని, అంతే కాదు అక్షర ప్రవేట్ స్కూల్లో చదివే చాలామంది విద్యార్థులు భద్రంగానే ఇంటికి వస్తారా అనే అనుమానం తల్లిదండ్రుల్లో ఆందోళనకు గురైతున్నారు. ఫిట్ నెస్, ఇన్సూరెన్స్, టైర్లు మంచిగా లేని బస్సులు తిప్పితే ప్రమాదాలు జరిగే అవకాశం ఎక్కువ ఉందని విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థి సంఘాలు ఆరోపణలు చేస్తున్నారు. గత మూడు రోజులుగా గంధంపల్లి కొత్తపేట అక్షర ప్రవేట్ స్కూల్ పై వరుస కథనాలు వస్తున్నప్పటికీ సంబంధిత రవాణా శాఖ అధికారులు, విద్యాశాఖ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడంతో కరస్పాండెంట్ బోడ రమేష్ కు సంబంధిత జిల్లా అధికారులకు ఏదో ఆర్థిక లావాదేవీల సంబంధాలు ఉన్నట్లు పలు అనుమానాలకు దారితీస్తుంది. ఇప్పటికైనా అక్షరా ప్రైవేట్ స్కూల్ బస్సులపై రవాణా శాఖ జిల్లా అధికారులు, విద్యాశాఖ జిల్లా అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టి పసి పిల్లల ప్రాణాలకు రక్షణ కల్పించాలని తల్లి దండ్రులు కోరుతున్నారు..

# సీతారాం నాయక్ గెలుపే లక్ష్యం

## కార్యకర్తలకు దిశా నిర్దేశం చేసిన బీజేపీ నాయకులు

నర్సంపేట మేజర్ న్యూస్ (సూర్య ): మహబూబాబాద్ పార్లమెంట్ బిజెపి అభ్యర్థి సీతారాం నాయక్ గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని జిల్లా అధ్యక్షులు గంట రవి కుమార్ అన్నారు. బుధవారం పట్టణంలోని సిటి జన్ క్లబ్ హాల్ లో నర్సంపేట నియోజకవర్గం అసెంబ్లీ కన్వీనర్ వడ్డేపల్లి నరసింహులు అధ్యక్షతన మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ సమావేశంలో గంట రవికుమార్ మాట్లాడారు.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిలుగా బిజెపి మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి ప్రొఫెసర్ సీతారాం నాయక్, కాకతీయ క్లస్టర్ ఇంచార్జి మాజీ శాసనసభ్యులు మార్తినేని ధర్మరావు, రాష్ట్ర పొలిటికల్ ఇంచార్జి గరికపాటి రాంమోహన్ రావు హాజరైయ్యారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూమహబూబాబాద్ పార్లమెంట్ బిజెపి అభ్యర్థి సీతారాం నాయక్ గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని బూత్ కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు.

### లబ్ధిదారుల సమృద్ధి
### మోదీ గ్యారెంటీ: బీజేపీ నాయకులు

గత 10సంవత్సరల నుండి నేటి వరకు కేంద్రంలో భారతీయ జనతా పార్టీ అధికారం చేపట్టిన రోజు నుండి ఈరోజు వరకు కేంద్రం ప్రభుత్వం నుండి అనేక సంక్షేమ పథకాల ద్వారా లబ్దిపొంద్దిన లాభార్థులను ప్రత్యేక్షంగా ప్రతి కార్యకర్త కలిసి వారిని మరొక సారి మోడీ ని గెలిపించాలని బీజేపీ



నాయకులు కోరారు. ఈసమావేశంలో పార్లమెంట్ కో కన్వీనర్ కట్ల రాంచందర్ రెడ్డి, చందుపట్ల సత్యపాల్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు కంభంపాటి పుల్లారావు, ప్రధాన కార్యదర్శి రేసు శ్రీనివాస్, మాజీ జిల్లా అధ్యక్షులు ఎడ్ల అశోక్ రెడ్డి, నర్సంపేట నియోజకవర్గ ఎన్నికల కన్వీనర్ రాణా ప్రతాప్ రెడ్డి, పట్టణ కౌన్సిలర్స్ మరియు జిల్లా ఐటీ,సోషల్ మీడియా కన్వీనర్ నోముల రతన్, యువమొర్చా అధ్యక్షులు ఎర్రోగల్ల భరత్ వీర్, జిల్లా పదాధికారులు, మండల అధ్యక్షులు, ఇంఛార్జిలు, శక్తికేంద్ర ఇంఛార్జిలు, బూత్ అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.








## ముగిసిన ఎన్నికల సిబ్బంది( ప్రొసైడింగ్, అసిస్టెంట్ (ప్రొసైడింగ్) అధికారుల శిక్షణా తరగతులు

మహబూబాబాద్,టౌన్,ఏప్రిల్ 03, మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ బుధవారం నాడు కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో గత మూడు రోజులుగా పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో ప్రొసైడింగ్, అసిస్టెంట్ ప్రొసైడింగ్ అధికారుల శిక్షణా తరగతులు జరిగాయి, ఈ శిక్షణ తరగతులకు హాజరైన అదనపు కలెక్టర్లు స్థానిక సంస్థలు, రెవెన్యూ, లెనిన్ వత్సల్ టోప్పో, డేవిడ్ మాట్లాడుతూ రానున్న పార్లమెంటు ఎన్నికల సందర్భంగా విధులు కేటాయించిన ప్రొసైడింగ్, అసిస్టెంట్ ప్రొసైడింగ్ అధికారులు ఎన్నికలలో కీలక భూమిక పోషించవలసి ఉంటుందని, అందుకోసం పక్కాగా ఎన్నికల నియమ నిబంధనలు, హ్యాండ్ బుక్, ద్వారా మాస్టర్ ట్రైనర్స్ తెలిపిన సూచనల ప్రకారం పకడ్బందీగా ఎన్నికల విధులు నిర్వహించాలని అన్నారు, ఏదైనా సమస్యలు, సందేహాలు,





సలహాలు, సూచనల కోసం మాస్టర్ ట్రైనర్స్, పై అధికారులను సంప్రదించాలని తెలిపారు, పోలింగ్ సిబ్బంది అందరు సమన్వయంతో కలిసి పనిచేయాలన్నారు. ఈ మూడు రోజుల శిక్షణా తరగతులు ఉదయం, మధ్యాహ్నం ఆరు సెషన్ల వారీగా (2028) మందికి శిక్షణకు కేటాయించగా (1921) హాజరయ్యారని, వివిధ కారణాల వల్ల (107) గైర్హాజరైనట్లు తెలిపారు. శిక్షణలో పాల్గొన్న వారికి పవర్ పాయింట్ ప్రజెంటేషన్, ఈవీఎంల పనితీరు పోలింగ్ కేంద్రంలో తీసుకోవలసిన జాగ్రత్తలు, అవసరమైన అన్ని ఏర్పాట్లు గురించి మాస్టర్ ట్రైనర్స్ చే శిక్షణ ఇప్పించడం జరిగిందని అన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్స్ ప్రవీణ్, రాములు, అప్పారావు, ఎన్నికల విభాగం సిబ్బంది ప్రొసైడింగ్, అసిస్టెంట్ ప్రొసైడింగ్ అధికారులు పాల్గొన్నారు.

## బెల్టు షాపుల్లో మద్యం అమ్మకాలు చేపడితే చర్యలు తప్పవు...!

### ఇప్పటికే 8 మంది మద్యం నిర్వాహకుల పై కేసులు నమోదు
### రూ. 40 వేల విలువచేసే మద్యం స్వాధీనం
### చెన్నారావుపేట ఎస్ఐ గూడ అరుణ్ కుమార్




చెన్నారావుపేట (సూర్య మేజర్ న్యూస్): గ్రామాల్లోని బెల్ట్ షాపుల్లో మద్యం అమ్మకాలు చేపడితే శాఖాపరమైన చర్యలు తప్పవని చెన్నారావుపేట ఎస్ఐ గూడ అరుణ్ కుమార్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. త్వరలో జరగనున్న ఎంపీ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున గ్రామాల్లోని బెల్టు షాపుల్లో ఎవరూ మద్యం అమ్మకాలు నిర్వహించకూడదన్నారు. మండలంలోని పాపయ్యపేట, గురిజాల, మగ్దుంపురం, కోనాపురం, జల్లి, తదితర గ్రామాలలో బెల్ట్ షాపుల పై దాడులు నిర్వహించి రూ. 40 వేల విలువచేసే మధ్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. అలాగే బెల్టు షాపుల్లో మద్యం అమ్మకాలు చేపడుతున్న 8 మంది మద్యం నిర్వాహకుల పై కేసులు నమోదు చేసినట్లు వివరించారు. ఒకవేళ గ్రామాల్లో ఎవరైనా మద్యం అమ్మకాలు చేపట్టినట్లయితే వెంటనే పోలీసులకు సమాచారం అందిస్తే తగు చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.